నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 10 నవంబర్ 2023 | FRIDAY, NOVEMBER 10, 2023 | RAJANNA SIRCILLA | పేజీలు : 12 PAGES


## సిరిసిల్ల ప్రజలే నా ధైర్యం

మీ దీవెనలతో నేనీ స్థాయికి ఎదిగా. సిరిసిల్లను ఇంకా అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నా. రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను గెలిపించాల్సిన బాధ్యత పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నాపై ఉన్నది. నాకున్న ఒత్తిడి వల్ల గడపగడపకూ రాలేకపోతున్నా. మీ అందరిని కలువలేకపోతున్నా. కానీ, నన్ను గుండెల్లో పెట్టుకున్న సిరిసిల్ల ప్రజలు భారీ మెజార్టీతో గెలిపిస్తారన్న విశ్వాసం ఉన్నది. ఆ ధైర్యంతోనే రాష్ట్రమంతా తిరుగుతున్న. ఇక్కడి ప్రజలు అభివృద్ధి కాముకులు, చైతన్య వంతులు. ఎవరెన్ని ప్రలోభాలకు గురిచేసినా.. కుట్రలు చేసినా లొంగరు.

**- సిరిసిల్ల అభ్యర్థి, మంత్రి కేటీఆర్**



# నామినేషన్ల పండుగ

జిల్లాలోని బీఆర్ఎస్ అభ్యర్థులు గురువారం నామినేషన్లు దాఖలు చేశారు. మంత్రి కేటీఆర్ ఎలాంటి హంగూ ఆర్భాటం లేకుండా.. మహనీయులను స్మరించుకొని నామినేషన్ వేశారు. వేములవాడ చల్మెడ లక్ష్మీనరసింహారావు రాజన్న దర్శనం అనంతరం పదివేలకు పైగా మందితో భారీ ర్యాలీ తీసి, పండుగ వాతావరణంలో పత్రాలు సమర్పించారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కొండగట్టు అంజన్న సన్నిధిలో పూజలు చేసి, అనంతరం మానకొండూర్‌కు చేరుకొని సాదాసీదాగా దాఖలు చేశారు. చొప్పదండి అభ్యర్థి సుంకె రవిశంకర్ రెండోసారి నామినేషన్ వేశారు.

..మధ్యపేజీలో





మానకొండూర్, చొప్పదండిలో నామినేషన్ పత్రాలు అందిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు రసమయి బాలకిషన్, సుంకె రవిశంకర్



సిరిసిల్ల రిటర్నింగ్ కార్యాలయంలో అధికారి ఆనంద్ కుమార్‌కు నామినేషన్ పత్రాలు అందిస్తున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వీర్నపల్లి జడ్పీటీసీ గుగులోత్ కళావతి, గంభీరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరెడ్డి, ముస్తాబాద్ బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు కొమ్ము బాలయ్య



వేములవాడ మూలవాగు వంతెన పై దండుగా బయలుదేరిన గులాబీ శ్రేణులు

## మీ బిడ్డగా.. మీ మధ్యన ఉన్న నన్ను దీవించండి

దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అమలు చేసి, గడపగడపకూ అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది. ప్రతి సంక్షేమ పథకంలో మహిళలకు ప్రాధాన్యతనిస్తూ, వారి పేరున ఇస్తున్నరు. అరవై ఏండ్ల పాలనలో జరుగని అభివృద్ధిని తొమ్మిదిన్నరేండ్లల్లో చేసి చూపించాం. మా నాయకుడు, మా కుటుంబ పెద్ద సీఎం కేసీఆర్ అని చెప్పే దమ్ము మాకు ఉంది. కాంగ్రెస్‌లో అసలు సీఎం అభ్యర్థి ఎవరో తెలియదు. ఎంత మంది అభ్యర్థులు ఉన్నరో వాళ్లకే తెలియదు. అభివృద్ధి, సంక్షేమాన్ని అందించిన కేసీఆర్‌ను ఆశీర్వదిద్దాం. కారు గుర్తుకు ఓటేసి మూడోసారి ఆయనను సీఎం చేద్దాం. మీ బిడ్డగా.. మీ మధ్యన ఉన్న నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి. మీరు దీవిస్తే మీకు సేవకుడిలా పనిచేస్తా. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తా.

**- నామినేషన్ వేసిన సందర్భంగా వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు**



వేములవాడ రిటర్నింగ్ కార్యాలయంలో అధికారి మధుసూదన్‌కు నామినేషన్ పత్రాలు అందిస్తున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు, చిత్రంలో జడ్పీ, మున్సిపల్ చైర్‌పర్సన్లు న్యాలకొండ అరుణ, రామతీర్థపు మాధవి, జడ్పీటీసీలు మ్యాకల రవి, నాగం భూమయ్య

## చల్మెడను గెలిపిద్దాం

- అభివృద్ధికి పట్టం కడుదాం ● కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేద్దాం ● బీఆర్ఎస్‌తోనే సంక్షేమం
- కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాలే ● రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

.. 4లో

# నాకు రాజకీయ భిక్షపెట్టింది మీరే

మరోసారి మనస్ఫూర్తిగా దీవించండి

- మీ ఆశీర్వాదంతో ఈ స్థాయికి ఎదిగా..
- దేశం గర్వించేలా అభివృద్ధి చేశా..
- ఇంకా చేయడానికి సిద్ధంగా ఉన్నా..
- తొమ్మిదిన్నరేండ్ల అభివృద్ధిని చూడండి
- మీ బిడ్డగా మరోసారి ఆశీర్వదించండి
- సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలకు మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి
- మహనీయులను స్మరించుకొని నామినేషన్ దాఖలు

వివరాలు 3లో..

‘నాకు రాజకీయ భిక్షనిచ్చిందే సిరిసిల్ల. మీ ఆశీర్వాదంతో మంత్రినయ్యా. ప్రతి ఒక్కరూ గర్వంగా తలెత్తుకునేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశా. ఇంకా అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నా. ఇప్పటికి నాలుగుసార్లు గెలిపించారు. ఐదోసారి జరుగుతున్న ఈ ఎన్నికల్లోనూ మీ బిడ్డగా భారీ మెజార్టీతో దీవించండి’ అని నియోజకవర్గ ప్రజలకు సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సిరిసిల్లకు చేరుకున్నారు. ఎలాంటి హంగూ ఆర్భాటం లేకుండా మహనీయులను స్మరించుకొని నామినేషన్ దాఖలు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వీర్నపల్లి జడ్పీటీసీ గుగులోత్ కళావతి, ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు కొమ్ము బాలయ్య, గంభీరావుపేట ఏఎంసీ చైర్మన్ హన్మంతరెడ్డితో కలిసి ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఆ తర్వాత తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తనకున్న ధైర్యం, బలం, బలగం.. నాయకులు, కార్యకర్తలేనని స్పష్టం చేశారు. తామే అభ్యర్థి అన్నవిధంగా రేయింబవళ్లు శ్రమిస్తూ.. మరోసారి మనస్ఫూర్తిగా దీవించాలని కోరారు. నాడు సిరిసిల్ల ఎట్లుండేదో.. నేడు ఎట్లయ్యిందో.. ప్రజలు ఆలోచించాలని సూచించారు.

**- రాజన్న సిరిసిల్ల, నవంబర్ 9 (నమస్తే తెలంగాణ)**